




హెలిపాడ్ వద్ద చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, కోండ్రు, కలిశెట్టి



చంద్రబాబు రోడ్‌షోకు హాజరైన ప్రజలు

నేతలా.. మేతగాళ్లా..!

- దోపిడీలో ఆ ముగ్గురూ..
- ఇసుక అక్రమ రవాణా
- పనుల్లో ఐదు శాతం కమీషన్
- రాజాం సభలో చంద్రబాబు ధ్వజం



మాట్లాడుతున్న చంద్రబాబు

రాజాం/ రూరల్, ఏప్రిల్ 15

'రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు.. జడ్పీ ఛైర్మన్ చిన్న శ్రీను, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్.. ఈ ముగ్గురూ నేతలా లేక మేతగాళ్లా.. ప్రజలెన్నుకున్న వాళ్లిద్దరైతే.. అడ్డదారిలో వచ్చినవారింకొకరు.. ముగ్గురూ రాజాంను దోచుకుంటున్నారు' అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. నాగావళి నది నుంచి ఇసుక అక్రమ రవాణాలో ముగ్గురూ పాత్రధారులేనని ఆరోపించారు. ఈ ప్రాంతంలో జరిగే ప్రతిపనిలో ఐదుశాతం వాటా ఇవ్వాలన్నది వారి డిమాండ్ అని, ఇలాంటి వాళ్లకు ప్రజాసంక్షేమం పట్టదని విమర్శించారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న జోగులు రాజాం ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు.

బాబు నోట జీఎంఆర్ మాట

జీఎంఆర్ నా చుట్టం కాదు.. బంధువు కాదు.. అయినాసరే హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పనులు అప్పగించాను.. బ్రహ్మాండంగా నిర్మించారు. ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ వచ్చేందుకు మార్గం సుగమం అయ్యింది. దీంతో హైదరాబాద్ అభివృద్ధి వేగం పుంజుకుంది. ఆపై ఢిల్లీలో, ప్రపంచంలోని అనేక దేశాలలో ఎయిర్‌పోర్టుల నిర్మాణం పనులు చేస్తున్నారు.. అలాంటి వ్యక్తులకు బాధ్యతలు అప్పగిస్తే అభివృద్ధి జరుగుతుంది. కాని జగన్‌రెడ్డి అయిదేళ్ల పాలనలో విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారికి రాష్ట్రాన్ని అప్పగించారు. వారంతా రాష్ట్రాన్ని గుండు కొట్టించారని చంద్రబాబు విమర్శించారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే..

రాజాం-పాలకొండ రోడ్ ఎంతో విశాలంగా ఉంది. ఇలాంటి రహదారిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. అధికారంలోకి రాగానే ఈ రహదారిని అభివృద్ధి చేస్తాను. రాజాంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తాను. తోటపల్లి పిల్ల కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాను. ఔటర్‌రింగ్‌రోడ్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలిసించి వీలుంటే పనులు ప్రారంభిస్తాం. రాజాంలో పీజీ సెంటర్ ఏర్పాటు బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానన్నారు. రాజాంలో ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయని, కొత్త పరిశ్రమలు రాజాంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాజాంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను దుర్మార్గుడైన సీఎం అలాగే విడచిపెట్టాడు. లబ్ధిదారులను ఇబ్బందుల్లోకి నెట్టేశాడు.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తాం. కొత్తగా మరిన్ని ఇళ్లు నిర్మాణం చేసి అర్హులైన వారికి అందజేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి..

రాజాం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న కోండ్రు మురళిని, విజయనగరం ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడికి ఓటు వేసి గెలిపించాలని చంద్రబాబు నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మురళీ కార్యసాధకుడన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తారని కితాబునిచ్చారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎంపీ అభ్యర్థి స్థాయికి అప్పలనాయుడు చేరుకోవడం అభినంద నీయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

బాబుతో భవిష్యత్: కోండ్రు

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాజాం నియోజకవర్గ కూటమి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ స్పష్టం చేశారు. ప్రజాగళం కార్యక్రమంలో కోండ్రు మురళీ మాట్లాడారు. జగన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అన్నివర్గాల ప్రజలు తీవ్ర సమస్యల్లోకి నెట్టివేయబడ్డారన్నారు. రాష్ట్ర అవసరాలు, సంక్షమం, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మురళీ స్పష్టం చేశారు.

హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం..

ఇక్కడి జి.ఎం.ఆర్.ఐ.టి. ప్రాంగణంలో హెలిపాడ్ వద్ద చంద్రబాబుకు ఘనస్వాగతం లభించింది. మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, కూటమి అభ్యర్థులు కోండ్రు మురళీమోహన్, కలిశెట్టి అప్పలనాయుడు, వంగా వెంకటరావు తదితరులంతా ఘనస్వాగం పలికారు.

చంద్రబాబుకు నాగలి బహుమతి..

చంద్రబాబును సభాప్రాంగణంలో కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. తలపాగాతో పాటు నాగలిని చంద్రబాబుకు బహుమతిగా అందజేశారు.

భద్రత కట్టుదిట్టం...

చంద్రబాబు రోడ్‌షోలో పోలీస్ యంత్రాంగం భద్రత కట్టుదిట్టం చేసింది. ఇటీవల కాలంలో నేతలపై రాళ్లదాడులు జరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తమైంది. నాలుగు మార్గాల్లోనూ రోడ్లకిరువైపులా నిలిచి ఉన్న కార్లు ఇతరత్రా భారీ వాహనాలను క్షణాల్లో అక్కడి నుంచి తరలేలా చర్యలు చేపట్టారు. బాబు ప్రసంగించే వాహనానికి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు.



జెండాలతో ప్రజాగళం సభకు వస్తున్న తమ్ముళ్లు



దివ్యాంగుడిని ఎత్తుకున్న చంద్రబాబు



విక్టరీ గుర్తు చూపుతున్న మహిళలు



నృత్యం చేస్తున్న మహిళలు

- చంద్రబాబుకు ఘన స్వాగతం
- రోడ్‌షోకు పోటెత్తిన జనం
- పసుపెక్కిన రాజాం

నీరాజనం


రాజాం/ రూరల్, ఏప్రిల్ 15: ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజాం వచ్చిన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు జనం నీరాజనం పలికారు. అడుగడుగునా బాబుపై పూలవర్షం కురిపించారు. జీఎంఆర్ ఐటీ ప్రాంగణంలో హెలికాప్టర్ దిగిన చంద్రబాబు ప్రత్యేక బస్సులో కేర్ జంక్షన్, డోలపేట, సీతారామ థియేటర్ మీదుగా వస్తుండగా కిలోమీటర్ మేర జేజేలు పలికారు. దారిపొడవునా పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు జై తెలుగు దేశం.. జైజై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి, కూటమి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ వెంటరాగా చంద్రబాబు కాన్వాయ్ జేజే ఇనోటల్ ప్రాంగణానికి చేరుకుంది. పాలకొండ రోడ్‌లో చంద్రబాబు ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతున్నంత సేపూ జనం బాబుకు జై అంటూ నినదించారు. ప్రభుత్వ వైఫల్యాలు, జగన్‌పై విమర్శలు చేస్తున్న సమయంలో ప్రజలు చప్పట్లతో హోరెత్తించారు. ఆయన మాట్లాడుతున్నంత సేపూ సీఎం సీఎం అంటూ మద్దతు పలికారు. దీంతో ఉప్పొంగిన ఉత్సాహంతో చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలు, రాజకీయ ఎత్తుగడలు, కోడికత్తి, రాయి డ్రామాలపై మరింత ఆవేశంగా మాట్లాడారు. జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలన్నింటినీ చంద్రబాబు తూర్పారబట్టారు. ఇదిలా ఉంటే రాజాం పట్టణం పూర్తిగా పసుపుమయంగా మారింది. సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన హోర్డింగులు, బ్యానర్లు, భారీ కటౌట్లు, జెండాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

జనమా.. బంతిపూల వనమా..

చంద్రబాబు రోడ్‌షో, బహిరంగసభకు హాజరైన జనం చూస్తే.. జనమా.. బంతిపూల వనమా అన్న చందంగా కనిపించింది. బాబు మాట్లాడుతున్న వేదిక నుంచి అటు డోలపేట వరకూ కిలోమీటర్ మేర జనప్రభంజనం కనిపించింది. వేదిక ప్రాంతంలో బాబును చూసేందుకు, ప్రసంగం వినేందుకు గంట ముందే భవనాల పైకి జనం చేరుకుని ఎండను సైతం లెక్క చేయకుండా నిరీక్షించారు.

శ్రేణుల్లో ఉత్సాహం..

ఎన్నికలు సమీపిస్తున్న వేల చంద్రబాబు పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభి మానుల్లో ఉత్సాహన్ని నింపే దిశగా బాబు పర్యటన ఆద్యంతం కొనసాగింది.



కాన్వాయ్‌లోని కారులో నుంచి దిగుతూ ప్రజలను పలకరిస్తున్న చంద్రబాబు

కల్యాణానికి తలంబ్రాలు సిద్ధం

నెల్లిమర్ల, ఏప్రిల్ 15: రామతీర్థం రామ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 17న జరు గనున్న శ్రీరామ నవమి వేడుకల్లో కల్యాణంలో వినియోగించే గోటితో ఒలిచిన తలంబ్రాలు సిద్ధమయ్యాయి. రామతీర్థం సేవా సంఘం ప్రతిని ధులు సోమవారం ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు, ఈవో వై.శ్రీనివాసరావుకు అందజేశారు. నెల్లిమర్ల, దుప్పాడ, తంగుడుబిల్లి గ్రామాలకు చెందిన మహిళా భక్తులు వీటిని తయారుచేశారని సంఘం ప్రతినిధులు తెలిపారు. అలాగే భీమవరానికి చెందిన భక్తుడు మునకాల గోవిందరావు పంపిన కంత(పలు రకాల స్వీట్లు) కూడా అర్చకులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రేగాన గోవిందరావు, సుద ర్శనం విజయ్‌కుమార్, అల్తి శ్రీనివాసరావు, ముంతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అర్చకులకు గోటితో ఒలిచిన తలంబ్రాలను అందజేస్తున్న దృశ్యం

18 నుంచి నామినేషన్ల స్వీకరణ

కలెక్టర్ నాగలక్ష్మి

కలెక్టరేట్, ఏప్రిల్ 15: ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 18వ తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఉద్యోగులతో సోమవారం ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని చెప్పారు. నామినేషన్ల దాఖలుకు 25న ఆఖరు రోజని, 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, ఉపసంహరణకు 29వ తేదీ వరకు గడువు ఉంటుందని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4న లెక్కింపు ఉంటుందన్నారు. సెలవు రోజుల్లో నామినేషన్ స్వీకరించబోరని, ప్రతి అభ్యర్థి 4 సెట్ల నామినేషన్ల దాఖలు చేయవచ్చని చెప్పారు. సమావేశంలో జేసీ కార్తీక్, డీఆర్‌వో అనిత తదితరులు ఉన్నారు.

ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

అత్యవసర సేవలందిస్తున్న శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు పాస్‌లు పొందిన మీడియా వారికి పోస్టల్ బ్యాలెట్‌ను అందించనున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల కమిషన్ 33 శాఖలను అత్యవసర శాఖలుగా గుర్తించిందని, వారికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని నోటిఫై చేసిందని తెలిపారు. పోస్టల్ బాలెట్ కోసం ఫారం-డి ద్వారా దరఖాస్తు చేసుకోవా లని, సిబ్బంది వివరాలు మంగళవారంలోగా అందజేయాలని చెప్పారు. ఫారాలు అందజేయడానికి ఈనెల 22 ఆఖరు తేదీ అని స్పష్టంచేశారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్ 2),భవనం సంఖ్య 02,బిరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన ఋణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము తేది. 23.04.2024 , 24.04.2024, నాడు వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని ఋణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని ఋణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
GCHPLPJ2310160006	SANTHI KANDHI	GCHPLPJ2310040002	KALYAN NAIDU SARAMPATI
GCHPLPJ2310210001	ESWARARAO KONDAPARTHI	GCHPLPJ2310040003	MEESALA GOVINDHA
GCHPLPJ2310300004	LAKSHMANA SHIRLI	GCHPLPJ2310250001	SATHISH GANUBOLU
GCHPLPJ2310120001	SAI MAHESH PATRUNI	GCHPLPJ2310260004	SWAMY NAIDU MESALA
GCHPLPJ2310200002	SRINIVAS KANDI	GJPNMPJ2310110001	PADMA GODLA
GCHPLPJ2310280003	SANKARAPU BHARATHI	GJPNMPJ2310120001	RELLA BALAKRISTANA
GCHPLPJ2310130002	SRINU KANIMERAKA	GJPNMPJ2310310004	PALLA SATISH
GCHPLPJ2310070002	SATYAM ROWTHU	VZNGRPJ2310300004	JANARDHANA RAO PONTHAPILLI
GCHPLPJ2310040001	RAMARAO PODILAPU		
GCHPLPJ2310060004	ANANDA SEKHAR BALIVADA	KVLSAPJ2310070001	NAIDU MIDATANA
KVLSAPJ2310300001	SRINU PEDAGADI	KVLSAPJ2310140002	NILAMANIKANTA PILLA
GCHPLPJ2310120002	RAMU TENELA		

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్. D.NO-4000A/47,1వ అంతస్తు,సరస్వతి కాంప్లెక్స్,బాకర్‌సాహెబ్ పేట, శ్రీకాకుళం -532001. డి.నం. 14-1-1/బి, 2 వ అంతస్తు, నౌరోజీరోడ్, మహారాణిపేట, విశాఖపట్నం-2 వేలం సమయం: 11.00 AM
మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ పి.రవి కిరణ్,శ్రీ ఎ.సుధీర్ ను సంప్రదించ వచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 15.04.2024
స్థలం:శ్రీకాకుళం

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ABN ఆంధ్రజ్యోతి

ఏబీఎన్ - ఆంధ్రజ్యోతిలో మరిన్ని క్రైం వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్ స్టోర్ నుంచి క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే, మీ ఫోన్ కెమెరా ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు.

చెట్టుపై నుంచి పడి ఒకరి మృతి

శృంగవరపుకోట రూరల్: చెట్టుపై నుంచి కిందపడి ఓవ్యక్తి మృతిచెందాడు. శృంగవరపుకోట సీఐ మురళీరావు కథనం మేరకు..పూసపాటిరేగ మండలంలోని చల్లవానితోట పంచాయతీశివారు గొల్లపేటకు చెందిన కిలానిరాజారావు (45) సోమవారం ఎస్.కోట మండలంలోని ముషిడిపల్లిపరిధిలోని ఓ లేఅవుట్‌లోకి పనిలోకివచ్చాడు.మధ్యాహ్నం రెండుగంటల సమయంలో తాటిచెట్టుఎక్కి ప్రమాదవశత్తు కింద పడ్డారు. దీంతో అక్కడక్కడే మృతిచెందాడు. భార్య కిలాని సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఎల్.గోవిందరావు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కురుపాం: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ముగ్గురు యువకులు గాయపడిన ఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసుల కథనం మేరకు.. పీటీమండ గ్రామానికి చెందిన యువకులు గుంపస్వామి, దిలీప్, వేణు ద్విచక్ర వాహనంపై కురుపాం సమీపంలోగల పెళ్లివలసలో జరుగుతున్న శుభకార్యానికి వెళ్తుండగా, ప్రమాదవశాత్తు ఆ గ్రామ జంక్షన్ సమీపంలో బైకు అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. వీరికి కురుపాం సీహెచ్‌సీలో ప్రథమ చికిత్స నిర్వహించి, అనంతరం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

1700 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

మెంటాడ: మెంటాడ మండలంలో సోమవారం సివిల్ సప్లయి డిప్యూటీ తహసీల్దార్(సీఎస్‌డీటీ) రవిశంకర్ నాటకీయ ఫక్కీలో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన 1700 కిలోల బియ్యాన్ని పట్టుకుని ముగ్గురు వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. గిరిజన ప్రాంతాలైన ఆంధ్ర, లోతుగెడ్డ గ్రామాల్లో కొందరు వ్యాపారులు గిరిజనుల నుంచి అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఆయన ఆయా గ్రామాల్లోని వ్యాపారుల ఇళ్లకు వెళ్లారు. తనతోపాటు మరికొందరు ఆంధ్ర రిజర్వాయర్ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చామని, వంటకు కోటా బియ్యం ఉంటే కొంటామని చెప్పారు. కొద్దిరోజుల కిందటే ఇక్కడ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్నందున ఆయన ఎవరన్నది తెలియని ముగ్గురు వ్యాపారులు ఆయనకు కోటా బియ్యం ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. ఈనేపథ్యంలో సీఎస్‌డీటీ మెరుపు వేగంతో ఆయా ఇళ్ళలో సోదాలు నిర్వహించగా, మొత్తం 1700 కిలోల బియ్యం పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యాపారులపై 6ఏ కేసులు నమోదు చేసినట్టు సీఎస్టీటీ రవిశంకర్ తెలిపారు. సీఎస్‌డీటీ సమయ స్ఫూర్తితో వ్యాపారుల ఆటకట్టించిన తీరును అంతా అభినందిస్తున్నారు.

ఆమదాలవలసలో గడ్డివాముల దగ్ధం

రేగిడి: మండలంలోని ఆమదాలవలసలో సోమవారం ముగ్గురు రైతులకు సంబంధించిన పది ఎకరాలు గడ్డివాములు దగ్ధమయ్యాయి. స్థానికుల కథనం మేరకు..గ్రామానికిచెందిన రైతులు రుంకు అప్పలనాయుడు,శాసుబిల్లి వెంకన్న, కెల్ల రాములు కళ్లాల్లో నాలుగు కుప్పల వరిగడ్డివాములు భద్రపరిచారు. అటుగా వెళ్లినవారుఎవరో పొగతాగి పారవేయడంతో ప్రమాదం సంబవించి ఉండవచ్చు. సమాచారం మేరకు పాలకొండ అగ్నిమాపక శకటం అగ్నిమాపకఅధికారి సర్వేశ్వరరావు, సిబ్బంది మంటలుఅదుపుచేయడంతో పెద్దప్రమాదం తప్పింది. రూ.30వేలు నష్ట జరిగి ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది అంచనా వేశారు.

ఘర్షణలకు పాల్పడితే చర్యలు: డీఎస్పీ



రాజీవ్‌నగర్ కాలనీలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న డీఎస్పీ గోవిందరావు

విజయనగరం క్రైం: సమస్యాత్మకప్రాంతాల్లో ఎన్నికల నేపథ్యంలో ఘర్షణలకు పాల్పడితేచర్యలు తీసుకుంటామని విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు హెచ్చరించారు.సోమవారం విజయనగరంలోని టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక ప్రాంతాల్లో గల ఫూల్‌బాగ్ కాలనీ, ఖాదర్‌నగర్, దాసన్నపేట, లంకవీధి, రాజీవ్‌నగర్‌కాలనీలో కేంద్రబలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని, పాత నేరస్థులపై ప్రత్యేక నిఘాపెట్టామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడితే, రౌడీ షీట్లు తెరుస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ కోరాడ రామారావు, ఎస్ఐలు దుర్గాప్రసాద్, రాజేష్, ఏఎస్ఐ పైడితల్లి, సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

● *జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి సోమేశ్వరరావు*

విజయనగరం క్రైం: అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి వి.సోమేశ్వరరావు తెలిపారు. సోమవారం విజయనగరంలోని అగ్నిమాపకశాఖ కార్యాలయం నుంచి గంటస్తంభం, కన్యకాపరమేశ్వరిఆలయం, సీఎంఆర్‌షాపింగ్ మీదుగా రైల్వే స్టేషన్ వరకూ అగ్నిమాపక వారోత్సవాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి, కరపత్రాలను షాపుల యాజమానులు, ప్రజలకు అందజేశారు.రైల్వేస్టేషన్ వద్ద వాటర్ డెమో నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ గ్యాస్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

●**లక్కవరపుకోట (కొత్తవలస):** వేసవిలోజరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తవలస అగ్నిమాపక కార్యాలయ అధికారి వై.అశోక్ కుమార్ తెలిపారు. కొత్తవలసలోని పీఎంఎల్ కాంప్లెక్స్ వద్ద అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతస్తులు, పాఠశాలలు, సినిమాహాళ్లలో అగ్నిప్రమాదాలు జరిగేసమయంలో ప్రజలు ఎలా స్పందించాలో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శారదా కంపెనీ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

● **శృంగవరపుకోట:** ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ పద్ధతులను అగ్నిమాపక అధికారి షేక్ మదీనా వివరించారు. ఈ సందర్భంగా ఫైర్ డ్రిల్ నిర్వహించారు.

ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమివ్వాలి: డీఎంవో



సిబ్బందికి సూచనలిస్తున్న జగన్మోహనరావు

సీతానగరం: గ్రామీణప్రజలకు పీహెచ్‌సీల ద్వారా మెరుగైన వైద్య సేవలందించి, వారి ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా మలేరియా అధికారి (డీఎంవో) డాక్టర్ టి.జగన్మోహనరావు తెలిపారు. సీతానగరం పీహెచ్‌సీని సోమవారం తనిఖీ చేశారు. వైద్య పరీక్షల వివరాలు, సేవలపై ఆరా తీశారు. ప్రజలకు కచ్చితంగా వ్యాధి నిర్ధారించడం వల్ల సరైన చికిత్స అందించవచ్చునని తెలిపారు. జ్వర నిర్ధారణ పరీక్షల రికార్డులు తనిఖీ చేశారు. క్షేత్ర స్థాయిలో జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తిస్తే తప్పనిసరిగా రక్తపూతలు (స్లైడ్స్) సేకరించాలని ల్యాబ్ టెక్నీషియన్‌ను, క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆదేశించారు.అనంతరం జగన్మోహన్ రోగులు, గర్భిణులతో మాట్లాడి, వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.పావని, సూపర్ వైజర్లు సత్యవతి, భవాని, శర్మ, వైద్య సిబ్బంది మురళి, నిర్మల, వెంకటలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజాగళం.. జనసంద్రం

రాజాంలో సోమవారం నిర్వహించిన ప్రజాగళం సభ జనసంద్రంగా మారింది. వృద్ధులు, మహిళలు, యువకులు తరలిరావడంతో కేర్ జంక్షన్, డోలపేట, సీతారామ థియేటర్ తదితర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. టీడీపీ అధినేత చంద్రబాబుకు దారిపొడవునా పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోడ్‌షోలో ప్రభుత్వ వైఫల్యాలు, జగన్ నిరంకుశ విధానాలను ప్రజలకు వివరించారు. బాబు మాట్లాడుతున్నంత సేపు యువకులు కేరింతలతో సందడిచేశారు.



రోడ్‌షోలో పాల్గొన్న చంద్రబాబునాయుడు, కొండ్రు, కలిశెట్టి



చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న యువకులు



రోడ్‌షోకు తరలివస్తున్న మహిళలు



కిక్కిరిసిపోయిన రాజాం పట్టణం



కోలాటం ఆడుతున్న మహిళలు



చంద్రబాబు ప్రసంగాన్ని వింటున్న యువకులు



చంద్రబాబుకు అభివాదం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



రేగిడి మండలంలో సంకిలి నుంచి తరలివెళ్తున్న టీడీపీ శ్రేణులు



వంగర మండలంలోని సీతారాంపురం నుంచి రాజాం బయలుదేరిన టీడీపీ కార్యకర్తలు

ఉదయం 5.30 గంటలకే మాక్‌పోల్

● *జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం*

గరివిడి: పోలింగ్‌రోజున ఉదయం 5.30 గంటలకే మాక్ పోలింగ్ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గరివిడి డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పోలింగ్‌శిక్షణను సోమవారం ఆమె సందర్శించారు. ఓటింగ్ రోజున అనుసరించాల్సిన పద్ధతులపై సూచనలిచ్చారు. మాక్‌పోల్‌పై మాట్లాడుతూ అనుకున్న సమయానికి ఏజెంట్లురాకపోతే 15 నిమిషాలు ఎదురుచూసి వచ్చినా, రాకున్నా 5.45 నిమిషాలకు మాక్‌పోల్ ప్రారంభించాలని చెప్పారు. నిర్ణీత సమయానికి ఈప్రక్రియ ప్రారంభించాలని, దీనికోసం ఉదయం 5 గంటలకే పోలింగ్ బూత్‌లో ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై సంపూర్ణ అవగాహన తెచ్చుకోవాలని, ఒక్కతప్పు కూడా దొర్లకుండా ఈప్రక్రియ సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పీవోల బాధ్యత అత్యంత కీలకమని చెప్పారు.రీపోలింగ్‌కు ఎక్కడా అవకాశంఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితుల్లో తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. మూడోవిడత శిక్షణను మే మొదటివారంలో నిర్వహిస్తామన్నారు. మాక్‌పోల్ పూర్తి అయిన వెంటనే వీవీప్యాట్‌లను ఖాళీచేయాలని,ఈవీఎంలను రీసెట్‌చేసిన తరువాతే పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు.ఉదయం7గంటలకు పోలింగ్ ప్రారంభించాలన్నారు. పోలింగ్ ఏజెంట్లుగా వలంటీర్లు ఉండకూడదని, రాజీనామాచేసిన వలంటీర్లకు సంబంధించి బీఎల్‌ఓలు, ఎంపీడీవో ధ్రువీకరించాకే ఏజెంట్లుగా అనుమతించవచ్చని సూచించారు. ఏజెంట్‌తప్పనిసరిగా ఆ నియోజకవర్గానికి చెందిన ఓటరై ఉండాలని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కూడా ఏజెంట్లుగా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో రాజాం ఆర్వో జోసెఫ్, ఆయా మండలాల ఏఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాజాం: ఎన్నికల ప్రక్రియపై పూర్తిఅవగాహన కల్పించుకుని ఒక్క తప్పు కూడా దొర్లకుండా ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు.రాజాం ప్రభుత్వోన్నతపాఠశాలలో ఏపీవోలకు శిక్షణ నిర్వహించారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికలరిటర్నింగ్ అధికారి జె.జోషప్, తహసీల్దార్ ఎస్. కృష్ణంరాజు, ఎన్నికల అధికారి ప్రకాష్, ఆర్ఐలు పాల్గొన్నారు.



గరివిడి: మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

చురుగ్గా ఈవీఎంల తరలింపు

నెల్లిమర్ల : స్థానిక ఈవీఎం గోదాము నుంచి ఈవీఎంల తరలింపు ప్రక్రియ చురుగ్గా జరుగుతోంది. ఈ తంతును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం తనిఖీ చేశారు. ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎంలను వివిధ నియోజకవర్గాలకు కేటాయించిన విషయం తెలిసిందే. వాటిని సీరియల్ నంబర్ల ప్రకారం ఆయా నియోజకవర్గాల వారీగా వేరుచేసి, స్కానింగ్‌చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధులసమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తున్నారు.ఆమె వెంట ఈవీఎంల నోడల్ అధికారి ఉమాశంకర్, డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ్ చక్రవర్తి ఉన్నారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి



మాట్లాడుతున్న సాయిశ్రీ

బొబ్బిలి: ఎక్కడా ఎటువంటి అపోహలు, ఆరోపణలకు తావులేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఆర్డీవో, రిటర్నింగ్‌అధికారి ఎ.సాయిశ్రీ కోరారు. సోమవారం పట్టణంలోని గొల్లపల్లి శ్రీవేణుగోపాల మునిసిపల్ హైస్కూల్‌లో బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించిన పీవోలు, ఏపీవోలు, సెక్టారు అధికారులకు రెండో విడత శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. కార్య క్రమంలో తహస్లీలార్లు త్రినాథరావు నాయుడు, సులోచన, ఎన్నికల డీటీ రెడ్డి సాయికృష్ణ, డీటీ చిన్నారావు, ఆర్ఐ కల్యాణ చక్రవర్తి, ఎంఈఓ గొట్టాపు వాసు, ఏఎల్‌టీ ఎంఎస్‌లు జేసీ రాజు, సీహెచ్‌జే ప్రవీణ్ కుమార్, శంకరరావు, మహేశ్ పాల్గొన్నారు.

నైపుణ్యం పెంపొందించుకోవాలి

రేగిడి: యువత వ్యక్తిగత నైపుణ్యం పెంపొందించుకోవాలని స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా మేనేజర్ డి.గోవిందరావు తెలిపారు. సోమవారం రేగిడిలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో ఇటీవల శిక్షణపొందిన యువతకు ధ్రువపత్రాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రేగిడి, సీతంపేట మండలాల్లో మార్చి 9నుంచి ఈనెల 13వరకు టువీలర్ మెకానిజం, కార్పెంటరీ, జ్యూట్ ప్రొడక్షన్ మేకింగ్, తేనిటీగల పెంపకం, మష్రూమ్ తయారీపై ఐదుబ్యాచ్‌లకు గాను ఒక్కో బ్యాచ్‌లో 35 మంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ మేరకు రేగిడిలో శిక్షణ పొందిన మష్రూమ్ తయారీదారులు, జ్యూట్ ప్రొడక్షన్ మేకింగ్, టువీలర్ మెకానిజం నిరుద్యోగులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో బొత్స గురినాయుడు మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాజెక్టుమేనేజర్ రవికిరణ్, మండల కోఆర్డినేటర్ గణపతి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇంటి వద్దే విద్య

● *జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ సిరికి సూర్యారావు*

రామభద్రపురం: దివ్యాంగ విద్యార్థులకు సమగ్రశిక్షావిద్యతోపాటు ఎస్‌కార్టు రవాణా, స్టైఫండ్, రీడర్ అలవెన్స్, ఇంటివద్దనే విద్యసదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ సిరికి సూర్యారావు తెలిపారు. సోమవారం రామభద్రపురం భవితకేంద్రంలో బొబ్బిలి నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బిలి, తెర్లాం, రామభద్రపురం,బాడంగి మండలాల్లోని 3 నుంచి 18 సంవత్సరాల్లోపు 150 మంది దివ్యాంగులు పాల్గొనగా ట్రైసైకిళ్లు, ఎంఆర్ కిట్లు, వీల్‌ఛైర్లు, రోలేటర్స్ వంటి కిట్లకు వైద్యులు నాగిరెడ్డి రవిశంకర్, హిప్స్‌బా ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ సిరికి సూర్యారావు, ఎంఈఓ ఆమిటి తిరుమల ప్రసాద్, ప్రత్యేకఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, సునీల్, పాపారావు, కళావతి, శ్రీను, ఐఈఆర్‌టీలు రాజేశ్వరి, రవి, తేజశ్వని, సత్య, సూర్య, సరిత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యారావు

నిర్వహణ లేక.. నిరుపయోగం

● మరమ్మతులు చేయరు.. కొత్తవి నిర్మించరు ● విపత్తుల సమయంలో తప్పని అగచాట్లు

● ఇదీ తీర ప్రాంతంలోని తుఫాన్ షెల్టర్ల పరిస్థితి



ముక్కాంలో శిథిలావస్థకు చేరిన తుఫాన్ భవనం

భోగాపురం: జిల్లాలోని భోగాపురం, పూసపాటిరేగ తీర మండలాల్లో గల తుఫాన్ షెల్టర్లు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. దశాబ్దాలపాటు మరమ్మతులకు నోచుకోవడంలేదు. మొత్తం 29 కిలోమీటర్ల పరిధిలో కొత్త షెల్టర్ల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకురావడం లేదు. దీంతో విపత్తుల సమయంలో పాఠశాలల భవనాలు, కల్యాణ మండపాల్లో నిర్వాసితులు, మత్స్యకారులు తలదాచుకోవల్సి వస్తోంది. తోటపల్లి, కొండరాజుపాలెంలో నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్టు నిధులతో నిర్మించిన భవనాలు జనవాసాలకు దూరంగా ఉన్నాయి. కొండరాజుపాలెం భవనం వినియోగంలో ఉన్నా తోటపల్లి వద్ద భవనం వినియోగంపై అధికారులు శ్రద్ధ చూపడం లేదు.

ఇదీ పరిస్థితి..

జిల్లాలోని భోగాపురం, పూసపాటిరేగ మండల్లాలోని తీర గ్రామాల ప్రజలు అక్టోబరు, నవంబరు నెలల్లో తుఫాన్ల వల్ల భయాందోళనకు గురవుతున్నారు. ఇక్కడి మత్స్యకా రులు పదేళ్ల కిందట సంభవించిన హుద్‌హుద్ తుఫాన్ పేరు వింటేనే వణికిపోతున్నారు. ఆ సమయంలో వేలాది ఇళ్లు నేలమట్టం కాగా, వందలాది మంది నిర్వాసితులుగా మారిన విషయం విదితమే. అప్పట్లో సరైన షెల్టర్లులేక మత్స్యకారులు అవస్థలకు గురయ్యారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పునరావాసం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముద్ర తీరప్రాంత గ్రామాల్లో నివసించే వారికి లక్షలాది రూపాయలు వెచ్చించి తుఫాన్‌షెల్టర్లు నిర్మించాయి. ప్రస్తుతం నిర్వహణ లేక అవి నిరుపయోగంగా మారాయి.



వినియోగంలోలేని చినకొండ్రాజుపాలెంలో తుఫాన్ భవనం

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లోని తీర గ్రామాల్లో తుఫాన్ల సమయంలో నిర్వాసితులు, మత్స్యకారులు తలదాసుకోవడానికి అందుబాటులో ఉండేవిదంగా రూ.లక్షలు వెచ్చించి తుఫాన్ రక్షిత భవనాలు నిర్మించారు. ఇవి కొద్ది సంవత్సరాల పాటు తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఉపయోగించారు. ఆ తర్వాత నిర్వహణ లోపం వల్ల నిరుపయోగంగా మారాయి. దాదాపు అన్ని భవనాలు పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరాయి. కొన్ని చోట్ల వినియోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మా రాయి. భవనాలన్నీ కూలిపోయే విధంగా ఉండడంతో తుఫాన్ సమయంలో వాటిలో తలదాసుకొంటే అవి ఎక్కడ కూలిపోతాయోనని భయాందోళన చెందుతున్నామని మత్స్యకారులు వాపోతున్నారు. అయితే రెండు మండలాల్లో పలుచోట్ల తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో లేనివిదంగా అక్కడక్కడ బహుళప్రయోజన భవనాలు నిర్మించినా ఉపయోగం లేకుండా పోయింది. ఈ భవనాలు కూడా మందుబాబులకు అడ్డాగా మారాయి. ఈ నేపథ్యంలో తుఫాన్ల సమయంలో పాఠశాలలు, ఆలయాలు,ప్రైవేటు భవనాల్లో తలదాచుకోవల్సి వస్తోంది.

ఇదీ పరిస్థితి..

జిల్లాలోని భోగాపురం మండలంలోని ముక్కాం, చోడిపల్లిపేట, చినకొండ్రాజుపాలెం, పెదకొండ్రాజుపాలెం, చేపలకంచేరు, ఎర్రముసలయ్యపాలెం, కోలవానిపాలెం, పూసపాటిరేగ మండలంలో చింతపల్లి, నీలిగెడ్డపేట, బర్రిపేట, పెద్దూరు, కొత్తూరు, తమ్మయ్యపాలెం, బర్రిపేట, తిప్పలవలస, కొత్తూరు, మద్దూరు, కోనాడ, బొడ్డుగురయ్యపేట, బొడ్డువెంకటేషుపేట, పులిగెడ్డ తీరానికి ఆనుకుని ఉన్నాయి. ఈ గ్రామాల్లో సుమారు 15 వేల మంది జనాభా నివసిస్తున్నారు. కడలి కల్లోలంగా మారితే తొలుత ఆ ప్రభావం మత్స్యకారులపైనే పడుతోంది. ఆ సమయంలో అధికారులు హడావుడి చేసి చేతులు దులుపుకొంటున్నారే తప్పా శాశ్వత పరిష్కారం చూపడంలేదని మత్స్యకారులు వాపోతున్నారు. తక్షణమే శిథిలావస్థకు చేరిన తుఫాన్ షెల్టర్లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చి తుఫాన్ల సమయంలో తలదాచుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కాగా కొత్త తుఫాన్ భవనాలకు సంబంధించి ఎటువంటి సమాచారం లేదని భోగాపురం తహసీల్దార్ పి.శ్యామ్‌ప్రసాద్ ఆంధ్రజ్యోతికి తెలిపారు. తుఫాన్ వస్తుందని సమాచారం వస్తే ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు ప్రజలకు తరలిస్తామని చెప్పారు.

గాబువానిపేటలో తాగునీటికి అవస్థలు

● కొళాయి నుంచి చిన్నధార వస్తున్న వైనం
● గంటల కొద్దీ తప్పని నిరీక్షణ

భోగాపురం: మండలంలోని ముంజేరు పంచాయతీ గాబువానిపేట గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామంలో 120కి పైగా కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న చేతిపంపునకు మోటారు బోరు ఏర్పాటు చేసి దానికి సోలార్ ద్వారా విద్యుత్తు సరఫరా చేశారు. అయితే దీని ద్వారా మొదట్లో తాగునీరు బాగానే సరఫరా అయినా ఇటీవల కొన్ని రోజుల నుంచి సక్రమంగా నీరు సరఫరా కావడంలేదు. నీటి కోసం గంటల కొద్దీ సమయం వెచ్చించాల్సి వస్తోంది. చిన్నధార రావడంతో ఒక బిందె నిండడానికి చాలా సమయం పడుతుందని స్థానికులు వాపోతున్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే తర్వాత ఇంకెన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సరిపడా తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

బిందె నిండడానికి అధిక సమయం పడుతుంది

కొళాయి నుంచి నీటి ధార చాలా తక్కువగా రావడంతో బిందె నిండడానికి అధిక సమయం వెచ్చించాల్సి వస్తోంది. వేసవి ప్రారంభం కాకముందే ఇలా ఉంటే తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందో.. అధికారులు తోణమే స్పందించి సరిపడా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి.

- సబ్బి మంగమ్మ, గాబువానిపేట, ముంజేరు పంచాయతీ

దానాలపేట నుంచి పైపులైన్ కనక్షన్ ఇచ్చాం

సోలార్ ద్వారా ఏర్పాటు చేసిన ట్యాప్ ద్వారా తక్కువగా నీరు వస్తున్న మాట వాస్తవమే. దీంతో గాబువానిపేట గ్రామానికి దగ్గరలో ఉన్న దానాలపేట వద్ద బోరు తవ్వించి అక్కడ నుంచి పైపులైన్ కనక్షన్ ఇచ్చాం. ప్రస్తుతానికి తాగునీటికి ఇబ్బందులు లేవు.

- జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, ముంజేరు


కొళాయి నుంచి చిన్నగా నీటి ధార వస్తున్న దృశ్యం

ఆప్కాస్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

● మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

విజయనగరం దాసన్నపేట: నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ తదితర విభాగాల్లో ఆప్కాస్ కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలని మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎ.జగన్మోహన్‌రావు తదితరులు కోరారు. ఈమేరకు సోమవారం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ తిరుమలరావుకు యూనియన్ ప్రతిని ధులు రామచంద్రరావు, శంకరరావు, వంశీ తదితరులు వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల వేతనం చెల్లించక పోవడంతో బ్యాంకు రుణాలు, అప్పులకు అధిక వడ్డీలు కార్మికులకు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. సమ్మెకాలం జీతంతో పాటు 2022-23లో రూ.12 వేలు హెల్త్ అలవెన్స్ బకాయిలు ఇవ్వాలని కోరారు.

ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే చర్యలు


రాతిపనివారి వీధిలో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి: ఖాళీస్థలాల్లో చెత్తవేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. సోమవారం స్థానిక రాతిపనివారి వీధి, కోరాడ వీధులలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ విధానంలో సిబ్బంది పనితీరును పరిశీలించి, గృహిణులకు అవగాహన కల్పించారు. వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు తన పర్యటనలో కచ్చితంగా ఉండాలన్నారు.

ఎంపీడీవో తీరుపై సభ్యుల ఆగ్రహం


ఎంపీడీవో తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీ సభ్యులు

గంట్యాడ: స్థానిక ఎంపీడీవో వై.భవాని తీరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పీరుబండి హైమావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మదనాపురం ఎంపీటీసీ సభ్యులు కళ్లెంపూడి శేఖర్ మాట్లాడుతూ ఎంపీడీవో ఎప్పుడూ అందుబాటులో ఉండటం లేదని, ఫోన్ కూడా ఎత్తడం లేదని నిరసన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో 'మీరు ఎవరు' అని ప్రశ్నించారు. 'ఎంపీటీసీ సభ్యులు కూడా తెలియదా?' అంటూ శేఖర్ తిరిగి ప్రశ్నించారు. రేగుబిల్లి ఎంపీటీసీ సభ్యులు అవతారం కూడా ఎంపీడీవో తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మిగిలిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ్యులు కూడా ఆమె తీరుపై మండిపడ్డారు. ఎంపీడీవో కార్యాలయానికి ఎప్పుడు వస్తున్నారో... ఎప్పుడు ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాలుగా విధుల్లో ఉన్నా... ఇప్పటి వరకూ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తెలియకపోవడం దారుణమని మండిపడ్డారు. ఎంపీడీవో వివరణ ఇవ్వడానికి ప్రయత్నించగా... సభ్యులు శాంతించలేదు. ఎన్నికల విధుల్లో ఉండడం వల్ల కాస్త బిజీగా ఉన్నామని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు వర్రి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఎన్నికలు

● ఆర్వో ఎంవీ సూర్యకళ


మాట్లాడుతున్న ఆర్వో ఎంవీ సూర్యకళ

గజపతినగరం: రానున్న అసెంబ్లీ ఎన్నికలు నిబంధనల మేరకు నిర్వహిస్తామని రిటర్నింగ్ అధికారి ఎంవీ సూర్యకళ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూలులో ఏపీవోల శిక్షణ తరగతులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నికల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈనెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, 26న స్క్రూట్నీ ఉంటుందన్నారు. నామినేషన్ల దాఖలుకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఆర్‌ఓ ప్రమీలాగాంధీ, తహసీల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.300 ఇవ్వాలి

● ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల ఆందోళన




ఆందోళన చేస్తున్న ఉపాధి కూలీలు

లక్కవరపుకోట (కొత్తవలస): ఉపాధిహామీ పథకం ద్వారా పనులు చేస్తున్న తమకు పనికి తగ్గ వేతనం రావడంలేదని సోమవారం కొత్తవలస ఎంపీడీవో కార్యాలయం ఎదుట కూలీలకు ఆందోళన చేపట్టారు. మండుటెండలో పనిచేసినా పూట గడవడం లేదని వాపోయారు. కనీస వేతనం రూ.300 ఇవ్వాలని, వేసవి అలవెన్స్ విడుదల చేయాలని, టెంట్లు, గునపాలు ప్రభుత్వమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తేసే ఉద్దేశంలో ఉందని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘ నేతలు మద్దిల రమణ, గాడి అప్పారావులు మండిపడ్డారు. వారంవారం పేమెంట్స్ అందాలని, మేట్ల జీతాలు విడుదల చేయాలని పేర్కొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు.

కలప అక్రమ రవాణాపై చర్యలు తీసుకోండి

బొబ్బిలి: టేకు, మామిడి, వేప తదితర చెట్లను నరికి అక్రమ రవాణా చేస్తుం డడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు ఎ.సురేష్ డిమాండ్ చేశారు. మండలంలోని రంగరాయపురం సమీపంలో రెండు ట్రాక్టర్లలో రవాణా అవుతున్న కలపను సురేష్ పట్టుకుని అటవీ శాఖాధికారులకు సమాచా రం అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బొబ్బిలి ప్రాంతం నుంచి అక్రమం గా రాజాం, గజపతినగరం తదితర ప్రాంతాలకు విలువైన కలప తరలిపోతోందని, ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాగా బొబ్బిలి ప్రాంతం నుంచి అక్రమంగా కలప రవాణాకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని ఫారెస్టు గార్డు స్వప్న తెలిపారు. రంగరాయపురంలో పట్టుకున్న కలపపై గత నెల 28న డీఆర్‌ఓ 4,500 రూపాయల ఫైన్ విధించినదేనని తెలిపారు. ఆ కలపను ఇప్పుడు రవాణా చేసుకుంటున్నారని చెప్పారు.

హిందూ ధర్మానికి హాని కలిగితే సహించను


ప్రసంగిస్తున్న శ్రీనివాసానంద

సాలూరు రూరల్: హిందూ ధర్మానికి హాని జరిగితే ఏ ప్రభుత్వంపైన అయినా అలుపెరగని పోరాటం చేస్తానని ఆంధ్రప్రదేశ్ సాధు సంతుల పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీని వాసానంద సరస్వతి స్పష్టం చేశారు. సాలూరులోని మెంటాడ వీధిలో నిర్వహిస్తున్న సీతారాముల వసంత నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆయన సోమవారం రాత్రి ఆధ్యాత్మి క ప్రవచనాలు చెప్పారు. సమాజంలో ధర్మ పరిరక్షణకు తాను కషాయం కట్టి సేవ చేస్తు న్నానన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తు లు పాల్గొన్నారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా సంగీత విభావరి ఏర్పాటుచేశారు.

విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని చేయండి

● విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి అదితి గజపతిరాజు


మాట్లాడుతున్న అదితి గజపతిరాజు

విజయనగరం రూరల్: విజయమే లక్ష్యంగా ఈనెల 18 నుంచి విస్తృతంగా ప్రచారాన్ని చేయాల ని ఎన్‌డీఏ కూటమి విజయనగరం నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అదితి గజపతిరాజు పిలుపునిచ్చారు. సోమవారం విజయనగరం టీడీపీ కార్యా లయంలో నగరంలోని ఒకటి నుంచి 10 డివిజన్లకు చెందిన యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీలను బూత్ పరిధిలో నియమితులైన నలుగురు సభ్యులు ఓటర్లకు విస్తృతంగా వివరించాలన్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాల న్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, కర్రోతు నర్సింగరావు, కాళ్ల గౌరీశంకర్ పాల్గొన్నారు.

ఓటమి తప్పదనే గులకరాయి డ్రామా

● టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు

విజయనగరం రూరల్: ఎన్నికల్లో ఓటమి తప్పదనుకున్న వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి గులకరాయి డ్రామా ఆడుతున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు ఆరోపించారు. సోమవారం విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో సానుభూతి పొందేందుకు ఇటువంటి చీప్ ట్రిక్‌లు ప్రదర్శిస్తున్నారని, ప్రజలు నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. సమావేశంలో టీడీపీ నాయకులు ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, కర్రోతు నర్సింగరావు, పిళ్లా విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గెలవలేమని తెలిసి మరో కోడికత్తి డ్రామా

● ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి లలిత కుమారి


మాట్లాడుతున్న లలితకుమారి

శృంగవరపుకోట రూరల్: వచ్చే ఎన్నికల్లో తమకు ఓటమి తప్పదని ముఖ్యమంత్రి గ్రహించి మరో కోడికత్తి డ్రామాకు తెరతీశారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి అన్నారు. సోమవారం రాత్రి తలారి గ్రామంలో ఆమె ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు గొంప కృష్ణ, ఇందుకూరి సుధారాజు, రెడ్డి వెంకన్న, రెడ్డి భవాని, జీఎస్ నాయుడు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో 30 కుటుంబాలు చేరిక

లక్కవరపుకోట: కొత్తవలస మండలంలోని తుమ్మికాపల్లికి చెందిన 30 కుటుంబాలు సోమవారం టీడీపీలో చేరాయి. మాజీ సర్పంచ్ అప్పలరాజు ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ ఎ.సతీష్, వార్డు సభ్యులను టీడీపీ ఎస్.కోట నియోజకవర్గ అభ్యర్థి కోళ్ల లలితకుమారి కండువాలువేసి ఆహ్వానించారు. ● రేగ, పెదిరెడ్లపాలెం, నీలకంఠాపురం, కల్లేపల్లి, పూడి వానిపాలెం, సీతాగొర్లెవానిపాలెం గ్రామాల్లో ఎస్.కోట అభ్యర్థి కోళ్ల లలితకుమారి సోమవారం ప్రచారం చేశారు. పార్టీ నాయకులు గొంప కృష్ణ, సుధారాజు, రాంప్రసాద్, ఒబ్బిని సత్యనారాయణ, మల్లునాయుడు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాగమాధవి

భోగాపురం: ముక్కాం పంచాయతీ నుంచి వైసీపీకి చెందిన పలువురు కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి ఆధ్వర్యంలో సోమవారం జనసేన పార్టీలో చేరారు. ముంజేరు సమీపంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ మైలపల్లి మసీను, అతని అనుచరులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాధవి కండువాలు వేసి ఆహ్వానించారు. ముక్కాం గ్రామం ఎటువంటి అభివృద్ధి చెందకపోవడంతో వైసీపీని వీడి.. జనసేనలో చేరినట్లు ఆమె తెలిపారు. పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు సహకరించండి

చీపురుపల్లి: సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు కోరారు. సోమవారం ఆయన పట్టణ పరిధిలోని ఆకులపేట, జి.అగ్రహారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, గవిడి నాగరాజు, రెడ్డి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీడీపీలో చేరిన ఆకులపేటకు చెందిన 20 కుటుంబాల వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

వైసీపీ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం

రామభద్రపురం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపురంలో సోమవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి బీసీలంటే చులకన భావం ఉందని.. అందువల్లనే పదవుల్లో బీసీలకంటే రెడ్లకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కరణం విజయభాస్కర్, రొంపల్లి ఎంపీటీసీ సభ్యుడు శంకరరావు, స్థానిక సర్పంచ్ కోట వెంకటనాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం

బాడంగి: ఎరుకులపాకలు, లక్ష్మీపురంల్లో బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలపై టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు, టీడీపీ పార్లమెంట్ పార్టీ బీసీ సాధికారిత కన్వీనర్ కల్లి అప్పలనాయుడు సోమవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు తెంటు రవి, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధనాయుడు, లచ్చుపతుల సత్యం, సర్పంచ్ పాలవలస పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

హింసాత్మక రాజకీయాలు జగన్‌కు తగదు


ప్రచారంలో పాల్గొన్న శ్రీనివాస్

గజపతినగరం: ప్రజాస్వామ్యంలో హింసాత్మక రాజకీయాలకు తావులేదని.. జగన్ వాటినే ప్రోత్సహిస్తున్నారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పురిటిపెంట గ్రామంలో ఆయన సోమవారం ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీవీవీ గోపాలరాజు, పార్టీ మండల అధ్యక్షుడు ఎ.లక్ష్మునాయుడు, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా..

ముమ్మరంగా వాహన తనిఖీలు


వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

దత్తిరాజేరు: ఎన్నికల నేపథ్యంలో స్టేషన్ బూర్జవలస ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్ సోమవారం జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకు వెళ్తే తప్పనిసరిగా ఆధారాలు చూపించాలన్నారు. సరైన ఆధారాలు చూపించని నగదును సీజ్ చేస్తామని చెప్పారు. అక్రమంగా మద్యం రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

రామాలయ ప్రారంభోత్సవాన్ని నిలుపుదల చేయాలి

నెల్లిమర్ల: సతివాడలో దేవదాయ శాఖ భాగస్వామ్యంతో నిర్మించిన శ్రీరామాలయ ప్రారంభోత్సవాన్ని ఎన్నికల కోడ్ దృష్ట్యా వాయిదా వేయాలని ఆ గ్రామానికి చెందిన ఆలయ కమిటీ ప్రతినిధి కె.శ్రీను, మరికొందరు కోరారు. ఈమేరకు నెల్లిమర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూకరాజును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

వచ్చేది ప్రజా ప్రభుత్వమే

మెంటాడ: ఈ ఎన్నికల్లో వచ్చేది ఎన్డీఏ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వమేనని టీడీపీ మండల అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని లోతుగెడ్డ, ఆంధ్ర పంచాయతీల్లో గిరిజన గ్రామాల్లో అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి తరుపున ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ

శృంగవరపుకోట రూరల్: తిమిడి గ్రామంలో ఉన్న నిరుపేదలకు జామి మండలం జాగరం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నెలకు సరిపడా నిత్యావసరాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఇందుపూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన


విద్యార్థుల హాజరు పట్టీ పరిశీలిస్తున్న శ్రీనివాస్

భోగాపురం: కారిగొల్లపేట ప్రాథమిక పాఠశాలను అభ్యాస సాధన సర్వే రాష్ట్ర పరిశీలకుడు ఎస్.శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఉదయం ప్రార్థన సమయం, విద్యార్థుల హాజరు, ఎండీఎం నిర్వహణ, తల్లిదండ్రుల సమావేశం జరుగుతున్న విధానం తదితర విషయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 బాలిపల్లి చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయులు బొడ్డ కాశీరాజు, సీఆర్‌పీ మాతా శేషబాబు తదితరులు పాల్గొన్నారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

రాజాం: వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈఈ జి.సురేష్‌బాబు తెలిపారు. సోమవారం స్థానిక గోపాలపురం సబ్‌స్టేషన్‌లో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈఈ బీవీఎన్‌పీ కుమార్, ఏఈ ఓజేసీపీ కుమార్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


పార్వతీపురంటౌన్: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం


సాలూరు: అగ్నిప్రమాదాలు ఎలా నివారించాలో డెమో చేసి చూపిస్తున్న అగ్నిమాపక అధికారులు


పాలకొండ: నీటితో విన్యాసాలు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పార్వతీపురంటౌన్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం అగ్నిమాపక అధికారి పైడిరాజు అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అగ్ని ప్రమాదాల నిరోధానికి సంబంధించి మాక్ డ్రిల్ నిర్వహించారు. గృహిణులు అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. ప్రమాదం సంభవిస్తే వెంటనే 101కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. ● **సాలూరు:** అగ్ని ప్రమాదాలపై అప్రత్తంగా ఉండాలని సాలూరు అగ్నిమాపక అధికారి ఉప్పాడ సుధాకర్‌రావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా



కరపత్రాలను పంపిణీ చేస్తున్న అగ్నిమాపక కేంద్ర అధికారులు

సోమవారం పట్టణంలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో విద్యుత్, గ్యాస్ కారణంగా సంభవించే వివిధ అగ్ని ప్రమాదాలకు సంబంధించి డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. ● **పాలకొండ:** అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు అవసరమని పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలు కూడళ్ల వద్ద అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జా గ్రత్తలు పాటించాల్సిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కార్గిల్ జంక్షన్‌లో అగ్నిమాపక సిబ్బంది నీటితో అభివాదం చేస్తూ పలు విన్యాసాలు చేశారు. రెవెన్యు డివిజన్ కార్యాలయం, పాలకొండ మడల విద్యాశాఖాధికారి, ఎంపీడీవో, పంచాయతీరాజ్ కార్యాలయాల్లో కరపత్రాలు అందించారు. ● **గజపతినగరం:** అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు స్థానికులు తక్షణమే సమాచారం అందజేయాలని అగ్నిమాపక కేంద్ర అధికారి ఎంఎస్‌వీ రవిప్రసాద్ అన్నారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్లలో అగ్ని ప్రమాదాలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్, గ్యాస్ వాడకం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


పాలకొండ: ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు


సాలూరు: మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న కార్మికులు

పాలకొండ: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పాలకొండ గౌరవాధ్యక్షుడు దావాల రమణారావు డిమాండ్ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. అనంతరం నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావుకు వినతిపత్రం అందించారు.

సాలూరు: తమకు రావాల్సిన జీతాలు, బకాయిలు...బోనస్‌లు ఇప్పించాలని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మున్సిపల్ అధికారులను సోమవారం నిలదీశారు. దీనిపై కమిషనర్ ప్రసన్నవాణి మాట్లాడుతూ రెండు రోజుల్లో జీతాలు, బకాయిలు, బోనస్‌లు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు.



